వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 276 శనివారం | 11 మే 2024 | పేజీలు : 08 | వెల రూ. 5

## వరంగల్ గడ్డపై గులాబీ జెండా ఎగురబోతుంది

అబద్ధాలు చెప్పి రేవంత్ రెడ్డి గద్దెనెక్కాడు

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



6లో

# కావ్య గెలుపు.. ఖాయం

- ఆమె విజయంపై పెరుగుతున్న అంచనాలు
- ఓరుగల్లుపై సీఎం ప్రత్యేక ఫోకస్
- శ్రమిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు
- పట్టుదలతో పనిచేస్తున్న ఎమ్మెల్యేలు
- రాజనీతిని ప్రదర్శిస్తున్న కడియం
- కలిసొస్తున్న జిల్లా అభివృద్ధిపై భరోసా



చారిత్రక నగరంగా.. వారసత్వ సంపదకు నిలయంగా వెలుగొందుతున్న ఓరుగల్లులో రాజకీయ చైతన్యం ఎక్కువనే చెప్పవచ్చు. ఏ ఎన్నికల్లోనైనా నువ్వానేనా అన్న రీతిలోనే పోరు సాగడం వరంగల్లుకే సొంతం. గత శాసనసభ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని 12 స్థానాల్లో పదింటిని కాంగ్రెస్‌కు కట్టబెట్టిన స్థానికులు రేవంత్‌రెడ్డికి అండగా నిలిచారు. అయినప్పటికీ లోక్ సభ ఎన్నికల్లో టికెట్ల కేటాయింపు ఒక టాస్క్‌లా మారింది. ఎన్నో మలుపులు తిరిగిన వరంగల్ రాజకీయం రాష్ట్ర వ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తించింది. ఫైనల్‌గా కాంగ్రెస్ అభ్యర్థిగా డాక్టర్ కడియం కావ్య బరిలో నిలవడం, ప్రచార సరళిలో తనదైన దూకుడుగా వ్యవహరించడం ఆమె గెలుపును పక్కా చేశాయి. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి వస్తున్న మైలేజీ కడియం కావ్యకు మరింత బలాన్ని చేకూర్చుతోంది. వరంగల్ నియోజకవర్గంలో 40 సంవత్సరాల తర్వాత మహిళా అభ్యర్థిగా కడియం కావ్యకు టికెట్ లభించడం కూడా కలిసొస్తుందంటున్నారు. దీంతో కావ్య విజయం ఖాయమంటున్నారు. ఓరుగల్లుపై సీఎం ప్రత్యేక ఫోకస్ పెట్టడం, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు పట్టుదలతో పని చేయడంతో కావ్య విజయంపై అంచనాలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. కడియం కావ్య సైతం తనను గెలిపిస్తే మీ ఇంటి ఆడబిడ్డగా అండగా ఉంటానని, జిల్లా అభివృద్ధికి బాటలు వేస్తానంటూ భరోసా ఇవ్వడంతో మహిళాలోకం అంతా ఆమె వెంటే నడుస్తోంది. దీంతో కావ్య విజయం నల్లేరుపై నడకే అన్నట్లుగా మారింది.

– వరంగల్ వాయిస్, హనుమకొండ ప్రతినిధి

వివరాలు 2లో..

## వరంగల్ అభివృద్ధి నా బాధ్యత

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య

8లో..






8లో

## దేశంలో అధికారంలోకి వచ్చేది బీజేపీనే

కాంగ్రెస్ మోసపూరిత హామీలతో గోసపడుతున్నాం

బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్

5లో



## ముగిసిన లోక్ సభ ఎన్నికల ప్రచారం

## మూగబోయిన మైకులు

13న పోలింగ్‌కు సర్వం సిద్ధం

# కావ్య గెలుపు.. ఖాయం

**ఆమె విజయంపై పెరుగుతున్న అంచనాలు**

**ఓరుగల్లుపై సీఎం ప్రత్యేక ఫోకస్**

**శ్రమిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు**

**పట్టుదలతో పనిచేస్తున్న ఎమ్మెల్యేలు**

**రాజనీతిని ప్రదర్శిస్తున్న కడియం**

**కలిసొస్తున్న జిల్లా అభివృద్ధిపై భరోసా**

**వరంగల్ వాయిస్, హనుమకొండ ప్రతినిధి :** వరంగల్ లోక్ సభ స్థానాన్ని కైవసం చేసుకోవడమే ఏకైక లక్ష్యంగా భావించిన కాంగ్రెస్ పార్టీ బలమైన అభ్యర్థిగా డాక్టర్ కడియం కావ్యను బరిలోకి దింపింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పది మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉండటం, లోక్ సభ స్థానంలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లు సైతం కాంగ్రెస్ విజయం సాధించినవే కావడంతో పాటు రాజీకయ నేపథ్యం ఉన్న కుటుంబానికి చెందిన కడియం కావ్యను అభ్యర్థిగా ఎంపిక చేసుకోవడంతోనే పార్టీ సగం విజయం సాధించినట్లయింది. దీంతో పాటు బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులకు ధీటుగా జిల్లాలో సుదీర్ఘ కాల రాజకీయం అనుభవం ఉన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి కూతురు కడియం కావ్య బరిలో ఉండటం గెలుపు సునాయాసంగా మారింది. ఎన్నిక ప్రచార సరళి, కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న వ్యూహాలు, వివిధ సర్వేల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మారడంతో వరంగల్ లోక్ సభ స్థానంలో కడియం కావ్య గెలుపు ఖాయమైందనే మాటలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

## ప్రచారంలో దూకుడు..

కడియం ఫౌండేషన్ చైర్మన్ గా అనేక ఉచిత సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న వైద్యురాలు కడియం కావ్య రాజకీయాలకు కొత్త అయినా తండ్రి కడియం శ్రీహరి వారసురాలిగా నిలిచి ప్రచారం పర్వంలో దూసుకుపోతున్నారు. వరంగల్ పార్లమెంటు బరిలో ఏడు నియోజకవర్గాల్లోనూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలే ఉండడం కావ్యకు అనుకూలమైన అంశం. దీంతో పాటు రాష్ట్రంలో అధికారంలో కాంగ్రెస్ ఉండడం గతంలో సేవా కార్యక్రమాలతో పేరుపొందండం అన్నింటికీ మించి ఎలాంటి అవినీతి ఆరోపణలు లేకపోవడం కావ్యకు ప్లస్ పాయింట్స్ గా మారాయి. పార్టీలో పాత, కొత్త కార్యకర్తలను అందరినీ కలుపుకొని ముందుకు వెళ్లడం ఆమెను విజయ తీరాలకు చేర్చుతోంది. కచ్చితంగా గెలిచి తీరాలనే కసితో ఆమె తీవ్రంగా శ్రమిస్తున్నారు. క్షణం తీరిక లేకుండా ప్రచారం, కార్యకర్తలను, నేతలను కలిసి క్షేత్ర స్థాయిలో పనిచేయడంతో ఆమెపై ప్రజలకు పూర్తి నమ్మకం కలుగుతోంది.

## కలిసి వచ్చే వారసత్వం..



దాదాపు నాలుగు దశాబ్దాలకు పైగా రాజకీయం అనుభవం కలిగిన సీనియర్ పొలిటిషియన్ కడియం శ్రీహరి కూతురుగా రాజకీయం అరంగేట్రం తనకు కలిసి వస్తుందని కడియం కావ్య బలంగా నమ్ముతోంది. దీనికి తోడు కడియం శ్రీహరి కూడా తన కూతురును ఎంపీగా గెలిపించి పార్లమెంట్ కు పంపించాలనే గట్టి పట్టుదలతో ఉన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీ కాబట్టి, విజయావకాశాలు మెండుగా ఉంటాయని వారు భావిస్తున్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు సైతం క్షేత్ర స్థాయిలో కడియం కావ్య గెలుపునకు చెమటోడ్చడం, వరంగల్ లోక్ సభ ఇంచార్జి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కూడా కాంగ్రెస్ గెలుపును ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవడంతో పార్టీ విజయంపై మరింత నమ్మకం పెరిగింది.

## ఊరూరా ప్రచార జోరు..



ఆశీర్వదించండి.. అండగా ఉంటానంటూ ప్రచారంలో కాంగ్రెస్ దూసుకుపోతోంది. లోక్ సభ ఎన్నికలు సమీపించడంతో ఊరూరా క్యాంపెయిన్ జోరుగా సాగుతోంది. ఇప్పటికే వరంగల్ లోక్ సభ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య గెలుపు కోసం టీపీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన జనజాతర సభలు, రోడ్ షోలకు ప్రజల నుంచి విశేష స్పందన రాగా, పార్టీ శ్రేణుల్లో జోష్ వచ్చింది. ఈ క్రమంలో



వరంగల్ వాయిస్, ఫైల్ ఫోటో..

వరంగల్ పార్లమెంటు పరిధిలోని ఏడు సెగ్మెంట్లలో ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులంతా రెట్టింపు ఉత్సాహంతో క్షేత్రస్థాయిలోకి వెళ్లి జనంతో మమేకమవుతున్నారు. ఇంటింటికి వెళ్లి ఓట్లు అడుగుతూ కావ్యను గెలిపించాలని కోరుతున్నారు. ఊరూరా కరపత్రాలు పంచుతూ ప్రజలతో మమేకమవుతున్నారు. బీజేపీ, బీఆర్ఎస్ లకు బుద్ధి చెప్పి కాంగ్రెస్ కు ఓటెయ్యాలని అభ్యర్థిస్తున్నారు. ఒక్క ఓటుతో ఆ పార్టీలను భూస్థాపితం చేసి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలంటున్నారు.

## శ్రమిస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు..

డాక్టర్ కడియం కావ్య విజయాన్ని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్, భూపాలపల్లిలో నిర్వహించిన జనజాతర సభలు ఆ పార్టీ శ్రేణుల్లో జోష్ తెచ్చింది. ఈ నెల 7న హనుమకొండలో జరిగిన సీఎం రేవంత్ రెడ్డి రోడ్ షో, కార్నర్ మీటింగ్ కూడా పూర్తిగా విజయవంతమైంది. ఎండలున్నా పెద్ద సంఖ్యలో ప్రజలు తరలిరావడంతో గెలుపు ఖాయమనే ధీమాను కాంగ్రెస్ నేతలు వ్యక్తం చేస్తున్నారు. పోలింగ్ దగ్గరపడుతుండటంతో సీఎం వరంగల్ లోక్ సభ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు అవలంభించాల్సిన విధానాలు, వ్యూహాలను స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రులతో సుదీర్ఘంగా చర్చించారు. ఎట్టి పరిస్థితుల్లో కడియం కావ్య గెలిచి తీరాల్సిందేనని ఆదేశించారు. దీంతో ఆమె గెలుపు కోసం ఎమ్మెల్యేలు, మంత్రులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. తమ నియోజకవర్గాల పరిధిలోని పార్టీ నేతలను, కార్యకర్తలను కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించేలా సమాయత్తం చేస్తున్నారు.

## ఓరుగల్లు అభివృద్ధిపై భరోసా..

కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఓరుగల్లుకు చెందిన 11 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సీఎం రేవంత్ రెడ్డిని నియోజకవర్గానికి పిలిచి, అభివృద్ధికి ఫండ్స్ కేటాయించేలా చూడాలని భావించారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత వెంటనే పార్లమెంట్ ఎన్నికలు రావడంతో సీఎం హోదాలో జిల్లాకు వచ్చిన రేవంత్ రెడ్డి ఓరుగల్లు అభివృద్ధిపై ఎమ్మెల్యేలకు, జనాలకు భరోసా ఇస్తున్నారు. హైదరాబాద్ కు దీటుగా వరంగల్ ను అభివృద్ధి చేస్తానని, హైదరాబాద్ నుంచి వరంగల్, అక్కడి నుంచి రామగుండం వరకు నేషనల్ హైవేలను ఆనుకుని ఇండస్ట్రియల్ కారిడర్ ఏర్పాటు చేస్తామని పలు సభల్లో సీఎం హామీ ఇచ్చారు. ఎస్సారెస్పీ స్టేజ్ వన్, టూ, దేవాదులతోపాటు ఓరుగల్లులో ఆగిన ప్రాజెక్టులన్నీ పూర్తిచేసి ప్రతి ఎకరాకు సాగు నీరందించే బాధ్యత తనదేనన్నారు. ఐటీ రంగంతోపాటు వరంగల్ కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కును అంతర్జాతీయ స్థాయిలో డెవలప్ చేస్తామని, గ్రేటర్ సిటీ జనాల చిరకాల కోరికగా ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంపై హామీ ఇచ్చారు. వరంగల్, కరీంనగర్, ఖమ్మం కార్పొరేషన్లలో చెత్త సమస్యకు పరిష్కారం చూపడంలో భాగంగా విద్యుత్ ఉత్పత్తి తీసుకువస్తామన్నారు. కేయూను ప్రక్షాళన చేసి కొత్త వీసీని నియమించనున్నట్లు తెలిపారు. పరకాల నియోజకవర్గంలోని ప్రొఫెసర్ జయశంకర్ సొంత గ్రామమైన అక్కంపేటను రెవెన్యూ గ్రామం చేస్తామనే ప్రకటనను తమ ప్రభుత్వంలో అమలు చేసి చిత్తశుద్ధిని నిరూపించుకున్నట్లు సీఎం చెప్పారు. ఇవన్నీ కడియం కావ్య విజయంలో ప్రముఖ భూమికను పోషిస్తున్నాయి. దీంతో కావ్య విజయం ఖాయం అన్న ప్రచారం సాగుతోంది.





వరంగల్ వాయిస్, ఫైల్ ఫోటో..





వరంగల్ వాయిస్, ఫైల్ ఫోటో..

## సీఎం ప్రత్యేక ఫోకస్..

ఓరుగల్లుపై సీఎం రేవంత్ రెడ్డి స్పెషల్ ఫోకస్ పెట్టారు. పార్లమెంట్ నియోజకవర్గంపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడం, అభ్యర్థి కడియం కావ్య విజయమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. మిగతా నియోజకవర్గాలకు భిన్నంగా కావ్య తరపున ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు ఐదురోజులకోసారి వరంగల్ ఎంపీ నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. 14 రోజుల వ్యవధిలోనే సీఎం మూడుసార్లు జిల్లాకు రావడంతో పార్టీ కేడర్ లో ఉత్సాహం పెరిగింది. దీనికితోడు రేవంత్ రెడ్డి సీఎంగా జిల్లా అభివృద్ధికి భరోసా ఇస్తుండడంతో ఆ పార్టీ ఎమ్మెల్యేలు సైతం ఖుషీ అవుతున్నారు. రాష్ట్రంలో 17 పార్లమెంట్ స్థానాలు ఉండగా సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ లోక్ సభ సీటుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. వరంగల్ లోక్ సభ పరిధిలో ఉన్న ఏడుగురు ఎమ్మెల్యేలతో సమావేశం పెట్టి వారి చేతికే గెలుపు బాధ్యతలు అప్పగించారు. ఆ తర్వాత తానే రంగంలోకి దిగారు. హస్తం పార్టీ అభ్యర్థి కడియం కావ్య విజయం కోసం ఏప్రిల్ 24, 30న సభలు నిర్వహించగా, మే 7న గ్రేటర్ వరంగల్ పరిధిలో కార్నర్ మీటింగులు నిర్వహించారు.

## బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆదేశానుసారం 22వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి మవురాపు గీత విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ లోక్ సభ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో 22వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కంచర్ల శివ, ముఖ్య నాయకులు, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విస్తృత ప్రచారం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** దేవాదాయ అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు దంపతుల ఆదేశానుసారం టీపీసీసీ కార్యదర్శి కొత్తపెల్లి శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు రేణికుంట్ల శివల పర్యవేక్షణలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 35వ డివిజన్ శివనగర్‌లో ఇంటింటి ప్రచారం చేశారు. ప్రచార సరళిని పర్యవేక్షిస్తూ ప్రచారాన్ని ఉధ్రుతలు ఊగించిన చిప్ప వెంకటేశ్వర్లు నేత కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి కడియం కావ్య చేతి గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. 9బూతులలో అన్ని బ్లాకులలో తిరుగుతూ ఇంచార్జులతో ప్రచారం చేశారు. శనివారం నిర్వహించిన ప్రచారంలో శివనగర్, 4 జెండాల ఏరియా, గవర్నమెంట్ స్కూల్ ఏరియా, హనుమాన్ వీధి, ఏసీ రెడ్డి నగర్, మైనార్టీ కాలనీ, రైల్వే స్టేషన్ ఏరియా, పుప్పాల గుట్ట, గణపతి నగర్, పాడిమల్లారెడ్డి నగర్, మైసయ నగర్‌లలో రాజాతో పాటు బూతు ఇంచార్జులు, మెంబర్లు, కార్యకర్తలుపాల్గొన్నారు.

## అంతర్జాతీయ విద్యా సదస్సుకు డాక్టర్ జన్ను పరంజ్యోతి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఈనెల 12 నుంచి 18 వరకు జరిగే అంతర్జాతీయ సదస్సుకు ఒయాసిస్ విద్యా సంస్థల చైర్మన్, నిసా (నేషనల్ ఇండిపెండెంట్ అలయెన్స్) ఉపాధ్యక్షుడు డాక్టర్ జన్ను పరంజ్యోతి హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ఆయన ఈ నెల 12 నుంచి హెల్సింకి, ఫిన్లాండ్లలో నాలుగు రోజుల పాటు, టాలిన్, ఎస్టోనియాలో రెండు రోజులపాటు సదస్సులు జరగనున్నాయని వివరించారు. ఈ సదస్సులో ఆయన భారతీయ విద్యా విధానంపై, వివిధ దేశాలలో అవలంభిస్తున్న విద్యా వ్యవస్థపై, మారుతున్న ఆధునిక విధానాలపై ప్రసంగించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ దేశాల నుంచి ప్రముఖ విద్యావేత్తలు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు.

## ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కాకతీయ మెడికల్ కాలేజ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్(పీఎంఎస్ఎస్ వై)లో ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవ వేడుకలు జరిగాయి. ఫ్లోరెన్స్ నైటింగేల్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నర్సుల దినోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డిప్యూటీ సూపర్ డెంట్ డాక్టర్ అనిల్ బాలరాజు, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ డాక్టర్ మురళి, హాస్పిటల్ ఆర్ఎంఓ డాక్టర్ దీపక్ రెడ్డి, ఇంచార్జి నర్సింగ్ సూపర్ డెంట్ సుశీల, నర్సులు మార్గరేట్, రంజిత, సృజన, శౌరిలు, సరిత, సంధ్య, జాన్సీ, నర్సులు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

### ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్



**వరంగల్ వాయిస్, మరిపెడ :** లోక్ సభ ఎన్నికల సందర్భంగా ప్రజలంతా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ తెలియజేశారు. ఇందులో భాగంగా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం మరిపెడ పట్టణంలో పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పారా మిలిటరీ బలగాలతో కలిసి పట్టణంలోని లక్ష్మారెడ్డి ఫంక్షన్ హాలు నుంచి రాజీవ్ గాంధీ సెంటర్, పోలీస్ స్టేషన్, కార్గిల్ మీదుగా లక్ష్మారెడ్డి ఫంక్షన్ హాల్ వరకు ఈ ఫ్లాగ్ మార్చ్ సాగింది. అనంతరం మరిపెడ లక్ష్మారెడ్డి ఫంక్షన్ హాల్ లో పోలీస్ సిబ్బంది బ్రీఫింగ్ ఇవ్వడం జరిగింది. అనంతరం మరిపెడ బంగ్లా రాజీవ్ సెంటర్ నుంచి మెయిన్ రోడ్డు మీదుగా లక్ష్మారెడ్డి ఫంక్షన్ హాల్ వరకు జిల్లా, కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ సూచించిన గైడ్ లైన్స్ ప్రకారం పోలీస్ అధికారులు, సిబ్బంది ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా నిర్వహిస్తారని తెలియజేశారు. ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రజలకు భరోసా కల్పించడంలో భాగంగానే ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. లోక్ సభ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించినా, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అక్రమ మద్యం, నగదు రవాణాకు సంబంధించి ఎవరికైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు ట్రైనీ ఐపీఎస్ పండరి చేతన్, అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, తొర్రూరు డీఎస్పీ సురేష్, సీసీఎస్ డీఎస్పీ మోహన్, ఎస్ బీ సీఐ బాలాజీ వరప్రసాద్, సీఐ హత్తిరాం నాయక్, ఎస్ఐలు తహేర్ బాబా, తొర్రూరు సబ్ డివిజన్ సీఐలు, ఎస్సైలు, అధికారులు, జిల్లా, కేంద్ర బలగాలు పాల్గొన్నాయి.

## బీజేపీలో చేరిన యువత



**వరంగల్ వాయిస్, వరంగల్ :** భారతీయ జనతా పార్టీ వరంగల్ తూర్పు నియోజకవర్గం 39, 40, 41వ డివిజన్ల యువత బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ చేతుల మీదుగా స్వచ్ఛందంగా బీజేపీలో చేరడం జరిగింది. 40వ డివిజన్ అధ్యక్షుడు ఆకుతోట రాజు, బీజేపీ నాయకులు సుంకరి రాజు ఆధ్వర్యంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ మాట్లాడుతూ నేను మోడీ కుటుంబ సభ్యుడినే అని ప్రతి ఒక్కరూ భావిస్తూ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ విజయంలో మనవంతు కృషిచేయాలని కార్యకర్తలను కోరారు. యువకులు పార్టీలో చేరగా, వారికి ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించి వరంగల్ బీజేపీ ఎంపీ అభ్యర్థి అరూరి రమేష్ గెలుపునకు కృషి చేయాలని వారికి సూచించారు.

## జోరందుకున్న బీజేపీ ప్రచారం

### ఈవీఎం నమూనాలతో విస్తృత ప్రచారం



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలో బీజేపీ ప్రచారం జోరు అందుకుంది. ఈవీఎం నమునాలతో పరకాల పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి ఆధ్వర్యంలో పట్టణ కమిటీ బీజేపీ ఎంపీ అభ్యర్థి అరూరి రమేష్ గెలుపు కోసం విస్తృత ప్రచారం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా 200 మంది కార్యకర్తలతో కలిసి షాపులలో, హోటళ్లలో, పండ్ల బండ్లు, పట్టణంలో ఉన్న ప్రజలను ఇంటింటికి వెళ్లి కలిసి మే 13 న జరిగే పోలింగ్ లో కమలం పువ్వుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, కాచం గురు ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పీ జయంత్ లాల్, కార్యదర్శి ఎర్రం రామన్న, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు బాసాని సోమరాజు, కౌన్సిలర్లు కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణ చారి, పట్టణ ప్రధాన కార్యదర్శులు గాజుల నిరంజన్, కుక్కల విజయ్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షుడు సంఘ పుషోత్తం, నాగవెల్లి రంజిత్ కుమార్, సీనియర్ నాయకులు దగ్గు విజేందర్ రావు, చందుపట్ల రమణారెడ్డి, పోట్లపల్లి సుధాకర్ రావు, రూరల్ అధ్యక్షుడు ముస్కే దేవేందర్, ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షులు వెలిశెట్టి శారద, శక్తి కేంద్ర ఇంచార్జులు, బూత్ అధ్యక్షులు, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకుల ర్యాలీ

**వరంగల్ వాయిస్, వరంగల్ :** తూర్పు నియోజకవర్గం లోని 27వ డివిజన్ లో టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ ఆధ్వర్యంలో కడియం కావ్య చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పెద్ద ఎత్తున ర్యాలీ తీశారు. అబ్బని కుంట, యాకూబ్ పుర, దయానంద కాలనీ, రామ్ కి కాలనీ, గోవిందరాజు గుట్ట, ఎల్బీఆర్ కాలనీ, శ్రీకృష్ణ కాలనీ, గిర్మాజీపేట్ పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టారు. ఇంటింటికి తిరిగి వరంగల్ లోక్ సభ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మీసాల ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు, వరంగల్ లోక్ సభ సభ్యురాలిగా కడియం కావ్య ను ఎన్నుకున్నట్లయితే వరంగల్ తూర్పు నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృతనిచ్ఛేయంతో ఉన్నారని అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన కొద్ది నెలలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఒప్పించి వరంగల్ తూర్పు నియోజకవర్గం లో వందల కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో 27 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నాగపురి సంజయ్ బాబు, మాజీ కార్పొరేటర్ జారతి రమేష్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ కన్వీనర్ భాషాపాక సదానందం,



డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొగలగాని రంజిత్, మహిళా కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షురాలు గూడ శారద, డివిజన్ కాంగ్రెస్ నాయకులు గుల్లపల్లి రామకృష్ణ, జారతి వెంకట్, ఎర్రం కమల్, మంద శ్రీనివాస్, సర్దార్ జస్పీర్ సింగ్, పోలేపాక విశాల్ బాబు, పోలేపాక యాకోబు, కట్కూరి అన్వేష్, కొమ్ము అమర్, గుంధం సురేందర్, దౌడు నాగరాజ్, ఎండీ నహీమ ఫర్జానా, ఇనుముల విజయ, జహీరా, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పతనం ఖాయం

## బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాదారపు శివకుమార్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** గీసుగొండ మండలం, గ్రేటర్ వరంగల్ 15 వ డివిజన్ మొగిలిచెర్ల లో బీజేపీ డివిజన్ అధ్యక్షులు బిల్లా రమేష్ ఆధ్వర్యంలో మొగిలిచెర్ల, గోపాల్ రెడ్డి నగర్, పోగుల ఆగయ్య నగర్, రెడ్డి పాలెంలోని 133, 134, 135, 136, 140 పోలింగ్ బూత్ లలో అరూరి రమేష్ గెలుపే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ డమ్మీ ఈవీఎం మిషన్ తో ఓటు ఎలా వేయాలో, ఈవీఎం మిషన్ లో ఆరూరి రమేష్ గుర్తు 1వ నెంబర్ వివరిస్తూ ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీజేపీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు రాదారపు శివకుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మూడు నెలల క్రితం జరిగిన ఎమ్మెల్యే ఎన్నికలలో ఉన్న కాంగ్రెస్, బీఆర్ఎస్ గ్రాఫ్ ఇప్పటి ఎంపీ ఎన్నికలలో మొత్తం పడిపోయిందన్నారు. రాష్ట్రంలో ఎవరున్నా భారతదేశంలో మాత్రం నరేంద్ర మోడీ ఉండాలని ప్రజలే అంటున్నారని అన్నారు. మొన్న ఎమ్మెల్యే ఎన్నికలలో కాంగ్రెస్ ఇచ్చినటువంటి వాగ్దానాలను నెరవేర్చక, ప్రజలు నమ్మక తెలంగాణ ముఖ్యమంత్రి దేవతలపై ప్రమాణాలు చేయడం ఎంత విడ్డూరమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ మంత్రులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పొర్లు దండాలు పెట్టినా ఇదివరకు ఉన్న ఎంపీ సీట్లను కాపాడుకోలేరని దుయ్యబట్టారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఈ ఎంపీ ఎన్నికల తర్వాత పతనం కావడం ఖాయమని జోష్యం చెప్పారు. అరూరి రమేష్ గెలుపు కోసం ప్రతి బీజేపీ కార్యకర్త భారతదేశ సరిహద్దు సైనికుల వలె పనిచేయాలని, అరూరి రమేష్ లక్ష మెజార్టీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రజకులు బట్టలు ఇస్త్రీ చేస్తున్న ఇస్త్రీ పెట్టతో జిల్లా ఉపాధ్యక్షుడు రాదారపు శివ కుమార్ బట్టలు ఇస్త్రీ చేసి అరూరి రమేష్ కు ఓటు వేసి గెలిపించాలని రజకులను కోరారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఆడెపు రమేష్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కామగోని రఘుపతి, డివిజన్ నాయకులు, లెంకల పెల్లి స్వామి, నరిశెట్టి చంద్రమౌళి, రాధారపు మల్లికార్జున్, గణిపాక స్వామి, గబ్బెట శ్రీనివాస్, కునమల్ల రవి, శ్రీపతి వేణు, కల్వచర్ల రవి, రానె రాజు, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని 34వ డివిజన్ అధ్యక్షుడు చిట్టి మల్ల శ్రీనివాసరావు, డివిజన్ ఇంచార్జ్ మాజీ కార్పొరేటర్ యాకూబ్ పాషా ఆధ్వర్యంలో కొండా దంపతుల ఆదేశాను ప్రకారంగా డాక్టర్ కడియం కావ్య చేతి గుర్తు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వాడవాడలా తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జులు కొయ్యడ ఉమా, సారా సాంబయ్య, పగడాల సతీష్, కొనకంచి కృష్ణ కుమారి, లావణ్య , కిరణ్, నవీన్ సంతోషిణి, అజీరా, అంజమ్మ, తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కారు గుర్తుకు ఓటు వేయాలని బైక్ ర్యాలీ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని 29వ డివిజన్ లోని లోక్ సభ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ కారు గుర్తుకు ఓటేయాలని "బైక్ ర్యాలీ" ప్రచారానికి ముఖ్య అతిథులుగా కుడా మాజీ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర జేఏసీ అధ్యక్షుడు మర్రి యాదవ రెడ్డి, కల్పలత సూపర్ బజార్ వైస్ చైర్మన్ ఎండీ షఫీ హాజరై బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ బైక్ ర్యాలీని రామన్నపేట, పాపయ్యపేట, ఓఎస్ నగర్, రఘునాథ్ కాలనీ, గాంధీ బొమ్మ, బెస్త సంఘం పడిశాల గల్లి, ఎస్సీ కాలనీ, బాబి ఫంక్షన్ హాల్ గల్లి, అపార్ట్ మెంట్స్ నవీన్ టాకీస్ లో, 29వ డివిజన్ అధ్యక్షుడు కొడకండ్ల "సదాంత్" ఆధ్వర్యంలో నిర్వహించారు. 29వ డివిజన్ లోని బూత్ కన్వీనర్లు, బూత్ కమిటీ సభ్యులు, మహిళలు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కారు గుర్తుకే ఓటు వేయాలని పెద్ద పెద్ద నినాదాల చేశారు. 29వ డివిజన్ బూత్ కన్వీనర్లు, రాచర్ల రాము, తాళ్లపల్లి రమేష్, గట్టు చందు, పూజారి కుమారస్వామి, మాల్వరాజు, మామునురి రాజు, ఇజ్జగిరి భీమరాజ్, మైదం కర్ణాకర్, పూజారి కుమారస్వామి, బొమ్మ కంటి క్రాంతి,సూరం గోపి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, నక్క జ్యోతి, రాచర్ల లక్ష్మణ్, గట్టు శివ, వెంకటేశ్వర్లు, పూజారి సారంగం, భక్తుల వెంకన్న, హార్షం వనిత, గద్వాల వెంకట్ లక్ష్మి, మంద చంటి, అరుణ, ఎండీ జావిద్, గొర్రె అరుణ్, బిసిపాక వరుణ్, బిస్పొ వైక శివ, తేజ, గోవర్ధనగిరి కిరణ్, మార్త కిరణ్, ఎండీ ముజీబ్, హాతిక్, తాళ్లపల్లి శంకర్, భరతపూ సంజీవ్, ముత్యాల మహేందర్, రితిక రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## 12 రకాల గుర్తింపు కార్డులతో ఓటు వేయొచ్చు

### జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి




**వరంగల్ వాయిస్, ములుగు :** ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు) లేకుంటే 12 రకాల ప్రత్యామ్నాయ ఫొటో గుర్తింపు కార్డులలో ఏదో ఒకదానిని చూపెట్టి తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఎలక్షన్ కమిషన్ కల్పించిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎపిక్ కార్డు లేని వాళు ఆధార్ కార్డు, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ జాబ్ కార్డు, బ్యాంకు, పోస్ట్ ఆఫీస్ వారిచే జారీ చేసిన పాస్ పుస్తకాలు, కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, ఎన్.పీఆర్ కింద ఆర్ జీఐ జారీ చేసిన స్మార్ట్ కార్డు, పాస్ పోర్ట్, ఫొటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పీఎస్ యూలు, పబ్లిక్ లిమిటెడ్ సంస్థల ఉద్యోగులకు ఫొటోతో జారీ చేసిన ఐడీ కార్డు, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు జారీ చేసిన ఐడీ కార్డు, ప్రత్యేక వైకల్యం ఐడీ కార్డు (యూడీఐడీ)లలో ఏదో ఒకదానితో ఓటు వేయవచ్చని తెలిపారు. అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కును ఎన్ని పనులు ఉన్నా పోలింగ్ రోజు ఏప్రిల్, 13న సమయం కేటాయించి తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించు కోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఆ ప్రకటనలో తెలిపారు.

## బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గెలుపు ఖాయం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ ఆదేశాల మేరకు 5వ డివిజన్ అధ్యక్షుడు పున్నం చందర్ ఆధ్వర్యంలో శనివారం బీఆర్ ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డా.మారేపల్లి సుధీర్ కుమార్ గెలుపే ధ్యేయంగా కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తూ 5వ డివిజన్ లోని పలు కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పండగ సాగర్, అరవింద్, రవీందర్, కిరణ్, నలబోల వినయ్, సాయి, సృజన్, రఘు, దాసరి సమ్మన్న, భార్గవ్, రాము, నిఖిల్, గుణ, గౌతమ్, నారాయణగిరి రాజు, లాలు, ప్రభాకర్, విశాల్, సతీష్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు లతా, సమత, శ్రీముఖి, సుహాసిని, యామిని, అరుణ, ఎల్.రజిత, శారద, మౌనిక, ప్రవళిక, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుష్టశక్తుల పన్నాగాలను తిప్పికొట్టాలి

### రాపోలు ఆనంద భాస్కర్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ నుంచి హైదరాబాద్ ను వేరు చేసి, కేంద్ర పాలితప్రాంతంగా గుప్పిట్లో పెట్టుకోవాలనే దుష్టశక్తుల పన్నాగాలను తిప్పికొట్టేలా లోక్ సభ ఎన్నికల్లో తీర్పునివ్వాలని మాజీ ఎంపీ, ప్రముఖ జర్నలిస్ట్ రాపోలు ఆనంద భాస్కర్ తెలంగాణ ప్రజలను కోరారు.

## బీఆర్ఎస్‌కే మాదిగ ఐక్య వేదిక మద్దతు



**వరంగల్ వాయిస్, కాజీపేట :** బీఆర్ఎస్ లోక్ సభ అభ్యర్థి సుధీర్ కుమార్ కు కాజీపేట మాదిగ ఐక్య వేదిక (కేఎంఐవీ)సంపూర్ణ మద్దతు తెలిపింది. శనివారం బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ ను కలిసి కేఎంఐవీ బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలపుతున్నట్లు ఓ లేఖను అందజేశారు. ఈ కార్యక్రమంలో 47, 62, 63 వ డివిజన్ల కేఎంఐవీ సభ్యులు బరిగెల వినయ్, మంద శ్రీనివాస్, పిట్టల కల్యాణ్, కొండేటి శివ, నల్ల వెంకటస్వామి, కొండేటి సునంద్, జన్ను శంకర్, సిరిపాక రాజేష్, చిట్యాల మహేష్, ఉప్పరి పరమేష్, కుమ్మరి రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరులో పోలీస్ కవాతు



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** పట్టణ కేంద్రంలో తొర్రూరు డీఎస్పీ సురేష్ ఆధ్వర్యంలో లోక్ సభ ఎన్నికల సందర్భంగా పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ సురేష్ మాట్లాడుతూ ఎన్నికలలో భాగంగా ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు గురికాకుండా ఓటింగ్ లో ప్రతి ఒక్కరూ పాల్గొని ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు పీఎస్ (ఎస్ హెచ్) ఓ.జగదీష్, ఎస్సై రాజు, నెల్లికుదురు ఎస్ఐ క్రాంతి కిరణ్, పెద్దవంగర ఎస్సై మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## బొమ్మల కట్టయ్యకు గంటా నివాళి




**వరంగల్ వాయిస్, వరంగల్ :** దళిత రత్న, ప్రజారత్న వరంగల్ అంబేద్కర్ గా పిలువబడే కీ.శే. బొమ్మల కట్టయ్య మూడో వర్ధంతి కార్యక్రమం సందర్భంగా కరీమాబాద్ లో వారి ఇంటికి బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన వెంట 32 వ డివిజన్ బీజేపీ అధ్యక్షులు వంచనగిరి రాజ్ కుమార్, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

# ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ విఫలం

## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** పట్టణ కేంద్రంలోని స్థానిక బీఆర్ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో శనివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ప్రవేశపెట్టిన ఆరు గారెంటీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందారని విమర్శించారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ, ఆగస్టు 15లోపు మాఫీ చేస్తానని దేవుళ్లపై ప్రమాణాలు చేయడం సిగ్గుచేటన్నారు. లోక్ సభ ఎన్నికల అనంతరం త్వరలో గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఇతరత్రా ఎన్నికలు అయిపోగానే రుణమాఫీ అనే హామీని తుంగలో తొక్కడం జరుగుతుందన్నారు. పాలకుర్తి ప్రజలు నన్ను ఓడగొట్టినందుకు చాలా బాధపడుతున్నారని, ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు తమ తమ సమస్యలు చెప్పుకుంటూ బాధపడుతున్నారన్నారు. త్వరలో జరిగే వరంగల్ లోక్ సభ బీఆర్ఎస్ అభ్యర్థి అయిన సుధీర్ కుమార్ ను ప్రజలు గెలిపించాలని ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ సోమేశ్వరరావు, జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, పట్టణ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు జైసింగ్, కాలు నాయక్, ప్రదీప్ రెడ్డి, మంగళపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా వన్నాల వెంకట రమణ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** బీజేపీ రాష్ట్ర రథసారథి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు డా.వన్నాల వెంకట రమణను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమించారు. ఈ మేరకు నియామక పత్రాన్ని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి శనివారం అందజేశారు. డా. వన్నాల వెంకట రమణ బీజేపీ జాతీయ కౌన్సిల్ మెంబర్, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు తనయుడు. డా, వన్నాల.వెంకట రమణ ఎండీఎస్, పీహెచ్ డీ దంతవైద్య నిపుణుడిగా, ప్రొఫెసర్ గా దేశ విదేశాలలో తమ విశిష్ట సేవలందించారు. గత ఇరవై సంవత్సరాలుగా తమ(వీఏకె)వాక్ ఫౌండేషన్ ద్వారా సుమారుగా వేయి కుటుంబాలకు నెలకు పది కిలోల సన్నబియ్యం, తల్లి లేదా తండ్రిని కోల్పోయిన అనాథ పిల్లలకు తమ చదువులకు ఆటంకం కలగకుండా ఉండేందుకు స్కూల్, కాలేజీ ఫీజులు కడుతూ ఎందరో అనాథ పిల్లలకు ఆర్థికంగా ఆదుకుంటూ ఆపద్బాంధవుడిగా నిలిచారు. రాష్ట్ర పార్టీ తన అత్యున్న నిస్వార్థ సేవలను గుర్తించి,ప్రోత్సహిస్తూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా కల్పించిన అవకాశాన్ని, తన బాధ్యతను, భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని వన్నాల తెలిపారు. ఈ సందర్భంగా తనపై ఉన్న నమ్మకంతో ఈ బాధ్యతను ఇచ్చినందుకు బీజేపీకీ ఒక సైనికుడిగా పార్టీ బలోపేతం చేయడానికి కృషిచేస్తానని చెప్పారు. అలాగే బీజేపీ రాష్ట్ర రథసారథి, అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డికి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల.ప్రేమేందర్ రెడ్డికి, బీజేపీ రాష్ట్ర, జిల్లా అధినాయకత్వానికి హృదయ పూర్వక కృతజ్ఞతలు చెప్పారు.

# బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ఓడించండి

## జిల్లా కాంగ్రెస్ నాయకుడు సాయిలి ప్రభాకర్



**వరంగల్ వాయిస్, గీసుగొండ :** బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే యువతకు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని యావత్ యువతను మోసం చేసిందని జిల్లా కాంగ్రెస్ నాయకుడు సాయిలి ప్రభాకర్ అన్నారు. అదే విధంగా ఎల్ఐసీ, రైల్వే విమానశ్రయం లాంటి దేశంలో ఉన్నటువంటి ప్రభుత్వ రంగ సంస్థల అన్నింటిని ప్రవేట్ పరం చేశారు అదేవిధంగా విదేశీ బ్యాంకుల్లో ఉన్నటువంటి నల్లధనాన్ని తీసి ప్రతి కుటుంబానికి రూ. 15లక్షలు అకౌంట్లో వేస్తానని మోసం చేశారని విమర్శించారు. యావత్ ప్రజలను మోసం చేసిన బీజేపీని, అదేవిధంగా మిగులు బడ్జెట్ లో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని రూ.7 లక్షల కోట్ల అప్పుల పాలు చేసిన బీఆర్ఎస్ ను ఓడించాలని, పనిచేసే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని సాయిలి ప్రభాకర్ కోరారు.

# కాంగ్రెస్‌లో ఉండలేం

## తిరిగి బీఆర్ఎస్‌లోకి సర్పంచ్



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** నాయకుల మాటలు విని బీఆర్ఎస్ వదిలి కాంగ్రెస్ లో కలిస్తే ఆక్కడ తమకు సముచిత స్థానం కల్పించటం లేదని ఉయ్యాలవాడ శివారు గుర్రాలకుంట తండా మాజీ సర్పంచి బానోత్ ఝాన్సీ వెంకట్రాం పేర్కొన్నారు. అందుకే మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ సమక్షంలో శనివారం తిరిగి బీఆర్ఎస్ లో చేరామని ఆమె వివరించారు. కాంగ్రెస్ పథకాల పేరుతో మోసం చేస్తుందని, తమ అనుచరులు అభ్యర్థన మేరకు తిరిగి బీఆర్ఎస్ లోచేరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలునాయక్, మాజీ సర్పంచ్ పాండు నాయక్, రాంచంద్రు, దాసుడు, నాగేశ్వరావు, శంకర్, మోహన్, రాంబాబు, దస్రాం, బానోత్ సక్రాం తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన లోక్‌సభ ఎన్నికల ప్రచారం

## మూగబోయిన మైకులు

## 13న పోలింగ్ కు సర్వం సిద్ధం




**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** లోక్‌సభ ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రం 6 గంటలకు ముగిసింది. తెలంగాణలోని వరంగల్ లోక్ సభ పరిధిలోని అభ్యర్థులు తమ ప్రచారానికి తెరదించారు. రాష్ట్రంలోని 17 లోక్ సభ నియోజకవర్గాల్లో ప్రచారం సాయంత్రం 6 గంటలకు ముగిసిందని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి తెలిపారు. బయటి ప్రాంతాలవాళ్లు నియోజకవర్గాల నుంచి వెళ్లిపోవాలని ఆయన ఆదేశించారు. పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాలకు మినహాయింపు ఉంటుందని వెల్లడించారు. రేపు సాయంత్రానికి సిబ్బంది పోలింగ్ బూత్‌లకు చేరుకుంటారని, ఎల్లుండి ఉదయం పోలింగ్ సిబ్బంది మాక్ పోలింగ్ నిర్వహిస్తారని తెలిపారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం అవుతుందని, లోక్ సభ స్థానం పరిధిలోని ఓటరు ఎవరైనా పోలింగ్ ఏజెంట్‌గా ఉండవచ్చు అని సీఈఓ స్పష్టం చేశారు. పోలింగ్ రోజు 200 మీటర్ల దూరంలో ఉండి స్లిప్పులు పంపిణీ చేయవచ్చని, స్లిప్పులపై అభ్యర్థి పేరు, గుర్తు ఉండకూడదని ఆదేశించారు. తెల్లటి స్లిప్పులపై ఓటరు పేరు, సీరియల్ నెంబరు ఉండవచ్చని, ఓటర్లను వాహనాల్లో తీసుకురాకూడదు, తిరిగి తీసుకెళ్లకూడదని స్పష్టం చేశారు. పోలింగ్ రోజు ప్రతి అభ్యర్థికి మూడు వాహనాలు అనుమతిస్తారని, పోలింగ్ బూత్‌లోకి ఫోన్లు తీసుకెళ్లకూడదని తెలిపారు. ఎన్నికల ప్రచారం ముగియడంలో అభ్యర్థులు ఈ రెండు రోజుల పాటు ఎలాంటి వ్యూహాలతో ముందుకెళ్లాలనే ఆలోచనలో పడ్డారు. ముఖ్యంగా ఓటర్లను ఎలా ప్రసన్నం చేసుకోవాలో అనే విషయంపై సన్నద్ధమవుతున్నారు. ఎన్నికల కమిషన్ పోలింగ్ ఏర్పాట్లకు చర్యలు చేపట్టింది. పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సమస్యాత్మక ప్రాంతాల్లో వ్యవహరించాల్సిన తీరుపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రేపు ఎన్నికల అధికారులు హాజరై ఈవీఎంలను పోలింగ్ కేంద్రాలను తరలింపు, తదితర చర్యలపై ఎన్నికల అధికారులు దృష్టిసారించారు. తెలంగాణ వ్యాప్తంగా రాష్ట్ర, కేంద్ర భద్రతా బలగాలు మోహరించాయి. 13న పోలింగ్‌కు సర్వం సిద్ధమయ్యాయి.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

## భూపాలపల్లి అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు



**వరంగల్ వాయిస్, మల్హర్ :** జిల్లాలో రానున్న మూడు రోజుల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్ష సూచన ఉన్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు పాటించాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైతులకు భూపాలపల్లి అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. శనివారం మల్హర్ మండల పరిధిలోని పెద్దతూండ్ల, అడ్వాల పల్లి, ఇప్పలపల్లి, కొయ్యూరు గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని జాప్యం లేకుండా తక్షణమే కొనుగోలు చేయాలని నిర్వాహకులకు తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కేటాయించిన మిల్లులకు రవాణా చేయాలని, ధాన్యం దిగుమతి కోసం హమాలీలను అందుబాటులో ఉంచాలని, అకాల వర్ష సూచన ఉన్న నేపథ్యంలో కోసిన ధాన్యం తడవకుండా ధాన్యం రాశులపై టార్పాలిన్లు కప్పాలని, ధాన్యం కొన్న వెంటనే రైతుల వివరాలను ఓపీఎంఎస్ వెబ్ సైట్ లో నమోదు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల రక్షణకై ఇండియా కూటమిని గెలిపించాలి

## సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నల్లు సుధాకర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, మరిపెడ :** రజ్యాంగాన్ని పరిరక్షించుకుని రిజర్వేషన్లను కాపాడుకోవాలంటే బీజేపీ, బీఆర్ఎస్ లను ఓడించి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. మరిపెడ మున్సిపల్ కేంద్రంలో ఇండియా కూటమి అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కోసం సీపీఐ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఈ సందర్భంగా నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడారు. గత రెండు దఫాలుగా ఎన్నికలలో బీజేపీ ప్రధాన వాగ్దానాలైన యువతకు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు, 100 రోజుల్లో ధరలు తగ్గించడం, నల్లధనాన్ని వెలికి తీసి ప్రతి పేద కుటుంబానికి 15 లక్షల రూపాయలు ఇస్తానని వాగ్దానాలు నెరవేర్చకపోగా, మత, ప్రాంత విద్వేషాలు రగల్చి భారత రాజ్యాంగాన్ని మార్చాలని, రిజర్వేషన్లను తీసివేయాలని బరితెగించి మాట్లాడుతున్న బీజేపీకి తెర వెనుక మిత్రుడైన బీఆర్ఎస్ కు ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ, అబ్దుల్ రషీద్, పోలెపాక వెంకన్న, పి.జనార్ధన్, ఎం.శరత్, నాగరాజు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో చేరికలు



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని కౌకొండ గ్రామంలో పరకాల మాజీ శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం కౌకొండ గ్రామంలోని వివిధ పార్టీల నుంచి సుమారు 50 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. పార్టీలో చేరినవారిలో ముదిరాజ్ కులస్తుల సంఘం అధ్యక్షుడు గోల్కొండ రాజు, గోల్కొండ రామన్న, గోల్కొండ లక్మన్న, గోల్కొండ శ్రీధర్, గోల్కొండ శివ, గోల్కొండ మొగిలి, గోల్కొండ సదయ్య, గోల్కొండ రాజమొగిలి, గోల్కొండ సాంబయ్య, గోల్కొండ ప్రవీణ్, గోల్కొండ తిరుపతి, గోల్కొండ సధానందం, గోల్కొండ కుమారస్వామి, గోల్కొండ అశోక్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మేడిపెల్లి శోభన్ బాబు, బీఆర్ఎస్ నడికూడ మండల అధికార ప్రతినిధి లింగాల తిరుపతి, ఎంపీటీసీ మేకల సతీష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు ముక్కెర రాజు, ప్రధాన కార్యదర్శి ఇల్లందుల నాగరాజు, యూత్ అధ్యక్షుడు ముక్కెర శ్రీధర్, మాజీ సర్పంచ్ మేకల రమేష్, మాజీ ఉపసర్పంచ్ ముక్కెర సురేష్, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ రఫీ, ఓదెల భాస్కర్, గుబిరె సుధాకర్, ముక్కెర శ్రీనివాస్, గోల్కొండ అశోక్, గోల్కొండ చిన్ని, గోల్కొండ కుమారస్వామి, గోల్కొండ వీరస్వామి, గోల్కొండ ముత్తయ్య, రమేష్, గోల్కొండ మల్లయ్య పాల్గొన్నారు.

# బీజేపీ, బీఆర్ఎస్‌లు గెలిచే అవకాశం లేదు

## మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి



**వరంగల్ వాయిస్, పరకాల :** లోక్ సభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించండి పరకాల నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడండని పరకాల మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు మొలుగూరి భిక్షపతి అన్నారు. పరకాల పట్టణంలో మాజీ ఎమ్మెల్యే నివాసంలో పరకాల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సామాజికవేత్త, రాజకీయ విశ్లేషకులు కూరపాటి వెంకట నారాయణ, మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి పాల్గొన్నారు. ఈ సమావేశంలో కూరపాటి వెంకటనారాయణ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ సచ్చిపోయిందని దానిని పూర్తిగా బొంద పెట్టాలని ప్రజలు చూస్తున్నారని అన్నారు. నరేంద్ర మోడీ తెలంగాణను అవమానపరచాడని, విభజన చట్టంలో ఉన్న హామీలను నెరవేర్చలేదన్నారు. తెలంగాణకు ఐటీఐఆర్, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, రైలు కోచ్ ఫ్యాక్టరీలను తీసుకొస్తానని వాటిని ఇవ్వకుండా తెలంగాణకు తీవ్ర అన్యాయం చేశాడని అన్నారు. తెలంగాణకు నిధులు ఇవ్వకుండా వాటిని గుజరాత్ రాష్ట్రనికి మళ్లిస్తున్నాడని ఎద్దేవా చేశారు. ఆర్థికపరమైన విషయాలపై పరోక్ష పనులు వసూలు చేస్తూ బీజేపీ అపర కుబేరులను తయారు చేస్తుందని, పేద ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. స్వామినాథన్ సిఫార్సు చేసిన హామీలను అమలు చేయలేదని, తెలంగాణకు తీవ్ర అన్యాయం చేస్తున్న నరేంద్ర మోడీకి ఈసారి ఓటమి తప్పదని అన్నారు. ప్రజలు మోడీ, కేసీఆర్ చేసిన మోసాలను తెలుసుకొని సమైక్యవాద పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి మాట్లాడుతూ 10 సంవత్సరాలు అధికారం చలాయించిన బీఆర్ఎస్ పార్టీ ఒక హామీని కూడా నెరవేర్చలేదని, ప్రజలను అప్పుల ఊబిలో నేట్టిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ఇచ్చి అందులో ఐదు గ్యారంటీలను పూర్తిగా అమలు చేసిందని అన్నారు. బీజేపీ ఎంపీ స్థానాలు గెలిచే అవకాశం లేదని, గుజరాతీల అభివృద్ధి కోసం పనిచేస్తున్న బీజేపీ దేశంలో ఓడిపోవడం ఖాయమని అన్నారు. ఎవరైనా అవినీతిపరులు ఉంటే బీజేపీలో చేరితే వారికి క్లీన్ సీట్ ఇస్తుందని, బీజేపీ వెనుక ఉన్న వారందరూ అవినీతిపరులేనని గుర్తు చేశారు. దేశంలో ఈసారి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని, మన వరంగల్ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయమని, కానీ భారీ మెజార్టీ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి చేసేందుకు మన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కృషి చేస్తున్నారని అంతకుముందు ఎమ్మెల్యేగా చేసిన చల్లా ధర్మారెడ్డి 10 సంవత్సరాలు దోచుకుని తిన్నాడని, ఇప్పుడు మన ఎమ్మెల్యే పరకాలను అభివృద్ధి చేస్తున్నాడని అన్నారు. వరంగల్ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె గెలుస్తనే మన తెలంగాణకు రావాల్సిన నిధులన్నీ తీసుకొస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ బీజేపీ, బీఆర్ఎస్ చేసిన మోసాలను గుర్తు చేసుకొని ఈనెల 13న జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# మూడో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఈనెల 13న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని ఎన్ఐసీ హాల్ లో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు మూడో, తుది ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా ఎన్నికల పోలింగ్ సిబ్బంది, మైక్రో అబ్జర్వర్ లను కేటాయించినట్లు రిటర్నింగ్ అధికారి, వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ సమక్షంలో వరంగల్ లోక్ సభ రిటర్నింగ్ అధికారి, వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య ఎన్నికల సిబ్బంది కేటాయింపునకు సంబంధించిన మూడవ ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. వరంగల్ లోక్ సభ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో విధులు నిర్వర్తించే ఎన్నికల సిబ్బంది జాబితాను ఈ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఆయా జిల్లాల కలెక్టర్లు అందజేశారు. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో హనుమకొండ, జనగామ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల కలెక్టర్లు సిక్తా పట్నాయక్, రిజ్వాన్ భాషా షేక్, భవేష్ మిశ్రా, అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, డీఆర్ఓ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీల మద్దతుతో కడియం కావ్యదే విజయం

## తాటిపాముల వెంకట్రాములు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** పార్లమెంటు ఎన్నికలలో బీసీల, బడుగు, బలహీన వర్గాల సంపూర్ణ మద్దతుతో వరంగల్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య విజయం సాధించి విజయ భేరి మోగిస్తుందని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా సాంస్కృతికంగా విద్యాపరంగా అన్ని రంగాల్లో బీజేపీ పాలనలో బీసీలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్ చట్టం చేసిన మోడీ, చట్టసభల్లో బీసీల రిజర్వేషన్ గురించి దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు జరిగిన పట్టించుకోలేదని, కనీసం బీసీ మంత్రిత్వ శాఖ కూడా ఏర్పాటు చేయక తీరని ద్రోహం చేశారన్నారు. గత పదేళ్లుగా బీసీ వ్యతిరేక విధానాలతో సాగిన బీజేపీ పాలన అంతం చేసేందుకే దేశవ్యాప్తంగా బీసీ సంఘాలు, బడుగు బలహీన వర్గాలు ఐక్యంగా నడుం బిగించాయన్నారు . బీసీకుల గణన, చట్ట సభలలో బీసీలకు రిజర్వేషన్లు, సామాజిక న్యాయానికి కట్టుబడి ఉంటామన్న కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక వాగ్దానాలతో జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న బీసీలు ఇండియా కూటమి గెలుపు కోసం కృషి చేస్తున్నారన్నారు. వరంగల్ లోక్ సభ నియోజకవర్గం లో కడియం కావ్య విజయాన్ని ఏ శక్తి అడ్డుకోలేదని వెంకట్రాములు అన్నారు.

# బీజేపీ అభ్యర్థి అరూరిని గెలిపించాలి

## డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, సంగెం :** వరంగల్ లోక్ సభ ఎన్నికలలో బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని శనివారం సంగెం మండలం గవిచర్ల గ్రామంలోని ఉపాధి హామీ పథకం పనుల వద్ద ఉపాధి కూలీలను కలిసి గత పదేళ్లుగా మోడీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను వివరిస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాని ఓటరు మహాశయులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బుట్టి కుమారస్వామి, కూస కర్ణాకర్, కీసర వీరయ్య, భూక్య వెంకన్న, ఎల్లగౌడ్, రంగరాజు కృష్ణ, ఎండీ రహమతుల్లా, హనుమకొండ యాకూబ్, చిర్రా బాబు, చిర్ర శీను, కాగితాల సాయికుమార్, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంతోష్ కుమార్ మరణం పార్టీకి తీరని లోటు

## బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్



**వరంగల్ వాయిస్, బాలసముద్రం :** సంతోష్ కుమార్ అకాల మరణం పార్టీకి తీరని నష్టమని హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. శనివారం బాలసముద్రంలోని హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దోమ కుంట్ల సంతోష్ కుమార్ సంతాప సభను 30వ డివిజన్ అధ్యక్షులు అనిల్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా సంతోష్ కుమార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ గొప్ప మానవతావాది, సమాజ సేవకుడు కాలం చేయడం బాధాకరమైనటువంటి విషయమన్నారు. దోమ కుంట్ల సంతోష్ కుమార్ పార్టీకి సమాజానికి చేసినటువంటి సేవలు చిరస్మరణీయమని, ఆ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పార్టీ కూడా అండగా ఉంటుందని భరోసానిచ్చారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కరోనా సమయంలో ఆయన చేసిన సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్దన్ గౌడ్, 37వ డివిజన్ ప్రధాన కార్యదర్శి సౌరం రఘు నాయకులు రాజశేఖర్, కారు ఉపేందర్, వారి సోదరుడు రాజ్ కుమార్, పిల్లలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ గడ్డపై గులాబీ జెండా ఎగురబోతుంది

## అబద్దాలు చెప్పి రేవంత్ రెడ్డి గద్దెనెక్కాడు

## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ జెండా ఎగురవేయబోతుందని ప్రజలకు రేవంత్ రెడ్డి మోస మాటలు చెప్పి గద్దేనెక్కిండని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విమర్శించారు . శనివారం హనుమకొండ జిల్లా బీఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎంపీ అభ్యర్థి సుధీర్ కుమార్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ 42 సంవత్సరాల తన రాజకీయ ప్రస్థానంలో వరంగల్ లోక్ సభ ఎన్నికలలో బీఆర్ఎస్ జెండా ఎగురవేయ బోతుందని రేవంత్ రెడ్డి మోస మాటలు ప్రజలకు చెప్పి గద్దేనెక్కిండని విమర్శించారు. డాక్టర్ సుధీర్ కుమార్ ఒక ఉద్యమ కారుడని, నిఖార్సైన మాదిగ బిడ్డని, అవినీతికి తావులేని వ్యక్తి సుధీర్ కుమార్ అని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కేసీఆర్ కు 20 సీట్లు మార్చమని తెలిపామని, ముందే మా పార్టీ ఓటమిని గ్రహించామన్నారు. దుర్మార్గులైన వారిని ప్రజలు గెలిపించరని అన్నారు. కేసీఆర్ అనేక సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల కోసం చేపట్టారని రైతు రుణ మాఫీ డిసెంబర్ 9లోపు చేస్తామని మోసం చేశారన్నారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారెంటీ లలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నిరుపేదలకు ఆరోగ్య శ్రీ వైద్య సేవలు లేవన్నారు. ఇచ్చిన హామీలను విస్మరించిన మీకు ప్రజలు ఎందుకు ఓటు వేయాలన్నారు. మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ 13న జరుగబోయే లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 17 స్థానాల్లో యావత్ తెలంగాణ రాష్ట్రం మొత్తం వరంగల్ పార్లమెంట్ వైపు చూస్తుందన్నరు. బీఆర్ఎస్, బీజేపీ మధ్యలోనే ప్రధాన పోటీ ఉంటుందని, ఇక్కడి ఎన్నికలు తెలంగాణ ఉద్యమకారుడికి, రాజకీయ ద్రోహి కడియం శ్రీహరికి మధ్యనే అని తెలిపారు. జాతిని అడ్డుపెట్టుకుని పదవులు పొంది జాతిని అణగదొక్కిన ద్రోహి కడియం శ్రీహరి అని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి కేసీఆర్ అరూరి రమేష్ ను రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే పార్టీకి వెన్నుపోటు పొడిచి బీజేపీ పార్టీ లో చేరారని మండిపడ్డారు. గురు, శిష్యులు ఒక చీకటి ఒప్పందం కుదుర్చుకుని వరంగల్ ప్రజల ముందుకు వివిధ పార్టీల నుంచి వస్తున్నారని దుయ్యబట్టారు. నీచ, నీకృష్టులైన కడియం, ఆరూరి లను చిత్తు చిత్తుగా ప్రజలు ఓడిస్తారని తెలిపారు. అనంతరం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ మాట్లాడుతూ వరంగల్‌లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని, కార్యకర్తలు చాలా కసితో పనిచేస్తున్నారన్నారు. కడియం కావ్య డమ్మీ క్యాండిడేట్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, దివ్యాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాసుదేవ రెడ్డి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కన్వీనర్ జనార్దన్ గౌడ్, కోఆర్డినేటర్ పులి రజనీకాంత్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నార్లగిరి రమేష్, జోరిక రమేష్, పోలేపల్లి రామ్మూర్తితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అంజన్న భక్తులకు మాలధారణ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పద్మాక్షి రోడ్డులో హనుమద్గిరి శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం ఉదయం స్వామివారికి పంచామృత అభిషేకం, చందన సేవ, 108 కిలోల కీరదోసతో అలంకరణ, అర్చనలు దేవాలయ అర్చకులు ఆరుట్ల రామాచారి ఆధ్వర్యంలో నిర్వహించారు. దాదాపుగా 300 మంది భక్తులు మాలధారణ చేశారు. ఈ కార్యక్రమాన్ని శ్రీశ్రీశ్రీ దుర్గాప్రసాద్ స్వామీజీ వారి స్వ హస్తాలతో మాలు వేయగా భక్తులు ఎంతో ఆనందంగా ఉత్సాహంగా మల ధారణలో పాల్గొన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు భజన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తదుపరి 400మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గందె కృష్ణ, కనుకుంట్ల రవికుమార్,కరుదశద్ కుమార్, మాదాసుమొగిలయ్య, సుధాకర్ పాల్గొన్నారు.




## సుహాస్ కొత్త సినిమా..

టాలీవుడ్ టాలెంటెడ్ నటుడు సుహాస్ ప్రస్తుతం వరుస సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉన్నాడు. ఇటీవలే అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్, ప్రసన్నవదనం సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. సరికొత్త కథ, కథనాలతో వచ్చిన ఈ రెండు సినిమాలు కూడా మంచి విజయాన్ని సాధించాయి. ఇప్పుడు మరో వినూత్న కథతో ఆడియన్స్ ముందుకు రానున్నాడు సుహాస్. అదే గొర్రె పురాణం. బాబీ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా నుండి తాజాగా టీజర్ విడుదల చేశారు మేకర్స్. వినూత్న కథతో వస్తున్న ఈ టీజర్ చాలా కొత్తగా ఉంది. ఇప్పుడొక మీకొక బ్రేకింగ్ న్యూస్.. ఒక గ్రామంలో రెండు వర్గాల మధ్య ఒక గొర్రె చిచ్చు పెట్టింది. అనే వాయిస్ ఓవర్ తో స్టార్ట్ అయ్యింది ఈ టీజర్. తరువాత.. ఆ గొర్రె మాది అంటే మాది అని అంటూ హిందూ, ముస్లింలు వాదించుకుంటారు. అలా చిన్నగా మొదలైన గొడవ గ్రామ సమస్యగా మారుతుంది. ఇక సుహాస్ జైల్లో ఖైదీలా కనిపించారు. మరి సుహాస్ కి ఆ గొర్రె పిల్లకి ఏమైనా సంబంధం ఉందా అనేది ఆసక్తికరంగా మారింది. ఈ టీజర్ తో సినిమాపై మంచి ఇంట్రెస్ట్ క్రియేట్ చేశారు. మరి మరో కొత్త కాన్సెప్ట్ తో వస్తున్న ఈ సినిమా ఎలాంటి విజయాన్నిస్ సాధిస్తుందో చూడాలి.





## పగ.. ప్రతీకారం.. కృష్ణమ్మ మూవీ

జయాపజయాలతో సంబంధం లేకుండా వైవిధ్యభరితమైన కథలతో ప్రేక్షకుల్ని అలరించే ప్రయత్నం చేస్తున్నారు సత్యదేవ్. కానీ, కొన్నాళ్లుగా ఆయన నుంచి వచ్చిన ఏ సినిమా హిట్టు మాట వినిపించలేకపోయింది. దీంతో ఈసారి విజయమే లక్ష్యంగా 'కృష్ణమ్మ'తో బాక్సాఫీస్ బరిలో అడుగు పెట్టారు. అనాథలైన భద్ర (సత్యదేవ్), శివ (కృష్ణ బూరుగుల), కోటి (లక్ష్మణ్ మీసాల) చిన్నప్పటి నుంచి ప్రాణ స్నేహితులు. చిన్నతనంలోనే జైలు జీవితం గడిపిన శివ బయటకొచ్చాక ప్రింటింగ్ ప్రెస్ పెట్టుకుని జీవనం సాగిస్తుంటాడు. భద్ర, కోటి మాత్రం గంజాయి స్మగ్లింగ్ చేసి పొట్ట నింపుకొంటుంటారు. వీళ్లంతా తమకంటూ ఓ కుటుంబం ఉండాలని ఆశ పడతారు. ఈ క్రమంలోనే మీనా తో శివ ప్రేమలో పడతాడు. ఆమె భద్రకు రాఖీ కట్టడంతో తనూ ఆమెను సొంత చెల్లిగా చూడటం మొదలు పెడతాడు. ఆ తర్వాత స్మగ్లింగ్ వంటి తప్పుడు పనులు మానేసి ఆటో నడుపుతూ సొంత కాళ్లపై నిలబడే ప్రయత్నం చేస్తాడు భద్ర. అయితే ఓసారి మీనా తల్లి ఆపరేషన్‌కు రూ.2లక్షలు అవసరమైతే.. ఆ డబ్బు సంపాదించడం కోసం భద్ర, శివ, కోటి తప్పనిసరి పరిస్థితుల్లో గంజాయి స్మగ్లింగ్ చేయడానికి సిద్ధపడతారు. అలా వాళ్లు పాడేరు నుంచి వైజాగ్‌కు గంజాయి తీసుకొచ్చే క్రమంలో పోలీసులకు దొరికిపోతారు. సరిగ్గా అప్పుడే వాళ్లు అనుకోకుండా ఓ యువతి హత్యాచారం కేసులోనూ ఇరుక్కుంటారు. మరి ఆ తర్వాత ఏమైంది? ఆ హత్యాచారానికి గురైన అమ్మాయి ఎవరు? ఈ కేసు ఏమిటన్నది తెలియకుండానే దాన్ని భద్ర, కోటి, శివ తమపై వేసుకోవడానికి కారణమేంటి? కేసు గురించి తెలిశాక ఈ ముగ్గురు ఏం చేశారు? శివని పెళ్లి చేసుకోవాలని ఎదురు చూస్తున్న మీనా ఏమైంది? అన్నది సినిమా చూసి తెలుసుకోవాలి. స్నేహంతో ముడిపడి ఉన్న ప్రతీకార కథ ఇది. బలమైన భావోద్వేగాలతో రా రస్టిక్ కోణంలో సాగుతుంది. అడవిలో జరిగే ఓ హత్యతో సత్యదేవ్ పాత్రను పరిచయం చేస్తూ.. కథను ఆరంభించిన తీరు ఆసక్తిరేకెత్తిస్తుంది. ఆ తర్వాత భద్ర, శివ, కోటిల గతాన్ని చూపిస్తూ నెమ్మదిగా సినిమాని ముందుకు నడిపించాడు. వీళ్ల ముగ్గురి స్నేహం, మీనాతో శివ ప్రేమలో పడటం.. మొదట్లో వీళ్ల మధ్య జరిగే చిన్న చిన్న గొడవలు.. ఆఖరికి వాళ్లంతా ఓ కుటుంబంలా కలిసిపోవడం.. అంతా రొటీన్ వ్యవహారంలా సాగుతుంది. హత్యాచారానికి గురైన యువతి ఎవరన్నది తెలిశాక భద్ర, కోటి, శివ పోలీసులపై తిరగబడే సన్నివేశాలు ఆసక్తిరేకెత్తిస్తాయి. పోలీసులు వాళ్లని చిత్రహింసలకు గురి చేసి బలవంతంగా ఆ కేసును ఒప్పించే సీక్వెన్స్ 'జైభీమ్', 'విచారణ' చిత్రాల్ని గుర్తు చేస్తుంది. భద్ర, కోటి జైలు నుంచి బయటకు వచ్చాక చేసే వరుస హత్యలు థ్రిల్లింగ్‌గా ఉంటాయి.

## నా వరకు అది.. చాలా పెద్ద విషయం

తెలుగు చిత్రసీమలోకి వచ్చిన కొంత కాలంలోనే విజయాలతో స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు సంయుక్త. ప్రస్తుతం తెలుగుతోపాటు మలయాళ భాషల్లో వరుస సినిమాలతో అలరించేందుకు సిద్ధమయ్యారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ టాలీవుడ్‌లో నటించాలంటే కష్టమన్నారు. 'మలయాళంతో పోలిస్తే తెలుగు సినిమాల్లో నటించాలంటే చాలా కష్టం. భాష రాకపోవడం ఒక కారణమైతే.. మేకప్ మరో కారణం. వినడానికి వింతగా ఉన్నా.. నా వరకు అది చాలా పెద్ద విషయం. మలయాళ సినిమాల్లో చేసేటప్పుడు మేకప్ వేసుకోవడం వెంటనే అయిపోతుంది. చాలా లైట్‌గా, సహజంగా వేస్తారు. యాక్టింగ్ చేసేటప్పుడు కూడా పూర్తి స్వేచ్ఛ ఉన్నట్లు అనిపిస్తుంది. కానీ, టాలీవుడ్‌లో స్వీయ జాగ్రత్తలు చాలా తీసుకోవాలి. తెరపై ఎలా కనిపిస్తామా.. అని ఎప్పుడూ చూసుకుంటూ ఉండాలి. ఎక్కువ మేకప్ వేస్తారు. షాట్ చేస్తున్నప్పుడు కూడా మేకప్‌ను చెక్ చేసుకోవాలి. ఇది సౌకర్యానికి పూర్తి విరుద్ధం. చర్మం, ముఖంపై ఏదో ఉన్నట్లు అనిపిస్తుంటుంది' అని చెప్పారు. ప్రస్తుతం ఆమె తెలుగులో నిఖిల్ 'స్వయంభూ'లో నటిస్తున్నారు. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో ఇది రానుంది. సోషియో ఫాంటసీ చిత్రంగా అత్యంత భారీ బ్జడెట్‌తో రూపొందుతోంది. దీనితో పాటు శర్వానంద్‌తోనూ ఓ చిత్రంలో నటిస్తున్నారు. తాజాగా బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా మూన్ ÷న్ పిక్చర్స్ పతాకంపై రానున్న సినిమాలోనూ ఈమెను ఓకే చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనుల్లో ఉన్న ఈ సినిమా చిత్రీకరణ జూన్‌లో ప్రారంభం కానుంది.





## అక్కడ అవకాశాలు రాలేదు.

తాజాగా 'శ్రీకాంత్' సినిమాతో ప్రేక్షకుల ముందుకువచ్చి ఆకట్టుకున్నారు జ్యోతిక. తెలుగు, తమిళ భాషల్లో వరుస చిత్రాల్లో నటించిన ఆమె బాలీవుడ్‌లో మాత్రం 27 ఏళ్ల తర్వాత నటించారు. 1997లో జ్యోతిక నటించిన హిందీ చిత్రం విడుదలైంది. మళ్లీ ఇన్నేళ్ల తర్వాత 'సైతాన్' అనే సినిమాతో ఈ ఏడాది బీటౌన్ ప్రేక్షకులను పలకరించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ లాంగ్ గ్యాప్ రావడానికి గల కారణాన్ని వివరించారు. 'తొలి చిత్రం ఫలితంపైనే మన కెరీర్ ఆధారపడి ఉంటుందని బలంగా నమ్ముతాను. నేను నటించిన మొదటి హిందీ సినిమా అనుకున్నంత స్థాయిలో ప్రేక్షకులను అలరించలేకపోయింది. దీంతో నాకు అక్కడ అవకాశాలు రాలేదు. దక్షిణాదిలో నేను నటించిన ఎన్నో సినిమాలు సూపర్ హిట్ అయ్యాయి. స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు పొందాను. అయినా.. బాలీవుడ్ నుంచి ఒక్క ఆఫర్ కూడా రాలేదు. ప్రేక్షకులు నన్ను దక్షిణాది నటిగానే గుర్తుంచుకున్నారు. అందుకే నాకూ బాలీవుడ్ చిత్రాల్లో నటించాలని ఆసక్తి లేదు' అని చెప్పారు. ప్రముఖ పారిశ్రామికవేత్త, బొల్లాంట్ ఇండస్ట్రీస్ వ్యవస్థాపకుడు శ్రీకాంత్ బొల్లా జీవితం ఆధారంగా తెరకెక్కిన 'శ్రీకాంత్'లో జ్యోతిక టీచర్ పాత్రలో కనిపించారు.

---

## రవితేజ వారసుడు హీరోగా..

మాస్ మహరాజ్ రవితేజ వారసుడు మాధవ్ హీరోగా నటిస్తోన్న సినిమా 'మిస్టర్ ఇడియట్' ఈ చిత్రంలో సిమ్రాన్ శర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. 'పెళ్లి సందడి' చిత్రంతో కమర్షియల్ హిట్ అందుకున్న దర్శకురాలు గౌరీ రోణంకి డైరెక్ట్ చేస్తున్నారు. తాజాగా శుక్రవారం 'మిస్టర్ ఇడియట్' చిత్రం టీజర్ ను రవితేజ సోషల్ మీడియా ద్వారా రిలీజ్ చేశారు. ఈ టీజర్ ను చూస్తే.. ధృవ ఫ్యాషన్ డిజైనింగ్ కాలేజీలో చదివే సత్య (హీరోయిన్ సిమ్రాన్ శర్మ) కాలేజ్ టాపర్. ఆమె డిజైన్ గీస్తే ది బెస్ట్ గా నిలవాల్సిందే. కాలేజ్ లో సత్య మెరిట్ ను బీట్ చేయడం ఎవరి వల్లా కాదు. అలాంటి టైమ్ లో కాలేజ్ లో అడుగు పెడతాడు హీరో (మాధవ్). సత్యను న గుణింతంతో పిలుస్తూ సరదాగా టీజ్ చేస్తుంటాడు. హీరోయిన్ ను హీరో గుణింతంతో ఎందుకు పిలుస్తున్నాడు? అల్లరిగా సాగే వీరి స్నేహం ప్రేమగా ఎలా మారింది ? అనేది టీజర్ లో ఇంట్రెస్టింగ్ గా చూపించారు. రిలీజ్ డేట్ ను మేకర్స్ అనౌన్స్ చేయబోతున్నారు.



# దేశంలో అధికారంలోకి వచ్చేది బీజేపీనే

**కాంగ్రెస్ మోసపూరిత హామీలతో గోసపడుతున్నాం**

**బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్**




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** దేశంలో అధికారంలోకి వచ్చేది బీజేపీనేని, కాంగ్రెస్ మోసపూరిత హామీలతో గోసపడుతున్నామని వరంగల్ లోక్ సభ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ అన్నారు. గ్రేటర్ వరంగల్ పరిధిలోని హంటర్ రోడ్డులో గల హనుమకొండ జిల్లా బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న వరంగల్ లోక్ సభ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ పార్టీ వేల కోట్లు డబ్బులు పంచి ఇక్కడ గెలవాలని చూస్తుందని ఆరోపించారు. వాళ్లు ఇచ్చే డబ్బులు తీసుకొండి.. ఓటు మాత్రం బీజేపీకే వేయండని ప్రజలకు పిలుపునిచ్చారు. మోడీని చూసి కాంగ్రెస్ నాయకులు భయపడుతున్నారని అన్నారు. నేను గెలిచిన తరువాత మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు నెరవేర్చే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ కి ఎందుకు ఓటు వేయ్యాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ హామీలు అన్ని పేరుకే.. ప్రజలకు చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. అరూరి రమేష్ అనే నేను వరంగల్ ప్రజలకు అందరికీ తెలుసన్నరు. మేధావులు, ఉద్యోగులు, యువత, కార్మికులు, కర్షకులు ప్రజలు అందరూ మోడీ నాయకత్వమే కోరుకుంటున్నారని తెలిపారు. తమ ఓటు కమలం పువ్వు గుర్తుకే అని ప్రజలు డిసైడ్ అయ్యారని అన్నారు. పోలింగ్ శాతం పెంచేలా కార్యకర్తలు ప్రతి ఒక్కరితో ఓటు వేయించాలని సూచించారు. వరంగల్ లోక్ సభలో బీజేపీ రెండు లక్షల మెజార్టీతో విజయం సాధించబోతుందని ధీమా వ్యక్తం చేశరు. ఈ నెల 13న ప్రజలు అందరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ప్రభారీ మురళీధర్ గౌడ్, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మరావు, హనుమకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు రావు పద్మ, గంటా రవి, వరంగల్ కో ఆపరేటివ్ బ్యాంక్ చ్కెర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు, మాజీ ఎమ్మెల్యేలు వన్నాల శ్రీరాములు, కొండేటి శ్రీధర్, జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, టీడీపీ, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు పట్టం కట్టండి

**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఒక స్థానం గెలవదని, అందుకు బీజేపీ గెలుపు కోసం బీఆర్ఎస్ పని చేస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. జిల్లా కేంద్రం శివారులోని అనంతారంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వంద రోజుల పరిపాలనలో ఇచ్చిన హామీలను ఐదింటిని అమలు చేశామని, రుణమాఫీని ఆగస్టు 15లోపు ఒక్క రోజులోనే అమలు చేస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కసివిల్ సప్లై లోనే 50 వేల కోట్ల రూపాయల నష్టాన్ని చూపి అదనపు భారం మోపారని, ఆ 50 వేల కోట్ల రూపాయలకు కాంగ్రెస్ ప్రభుత్వం 5 వేల కోట్ల రూపాయల వడ్డీని కట్టామని, బీజేపీ పదేళ్ల పాలనలో రాష్ట్ర విభజన చట్టంలో ఇచ్చిన హామీలను విస్మరించి ఎంపీ ఎన్నికలల్లో ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని ఆయన ప్రశ్నించారు. ప్రధాని నరేంద్ర మోదీ తన హోదాను సైతం మరిచి అసత్యాలతో ప్రచారం నిర్వహిస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం సుస్థిరంగా ఉండాలంటే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ మీడియా సమావేశంలో ఎమ్మెల్యేలు మురళి నాయక్, రామచంద్రు నాయక్, కోరం కనకయ్య, భరత్ చంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరంగల్ అభివృద్ధి నా బాధ్యత

**మోడీ నియంత పాలనను అడ్డుకోవాలి**

**బీజేపీ పాలనతో దేశం ప్రమాదంలో పడింది**

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ అభివృద్ధి నా బాధ్యత అని వరంగల్ లోక్ సభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణతో కలిసి కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీజేపీ పాలనతో దేశం ప్రమాదంలో పడింది. దేశంలో మత విద్వేషాల ద్వారా బీజేపీ పాలన సాగిస్తుంది. మోడీ నియంత పాలనను అడ్డుకోకపోతే భవిష్యత్ అంధకారమే. గడచిన పదేళ్ల బీజేపీ పాలనలో పేదలు పేదలుగా, ధనవంతులు మరింత ధనవంతులుగా మారారు. అందుకే సమసమాజ స్థాపనకై కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. బీజేపీ లౌకికత్వానికి వ్యతిరేకంగా కుల మతాల మధ్య చిచ్చు రేపి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారు. ఉద్యమాల గడ్డ.. పోరాటాల ఖిల్లాను అభివృద్ధి చేయడమే నా ధ్యేమన్నారు. వరంగల్ నగరంలో అండర్ డ్రెయినేజీతో పాటు వరంగల్‌లో ఎయిర్‌పోర్టును, ఐటీ పార్కులు, స్మార్ట్ సిటీ, హెరిటేజ్ సిటీగా,మెగా టెక్స్టైల్ పార్కును అభివృద్ధి చేస్తాను, ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రంలో రెండో అతిపెద్ద నగరంగా ఉన్న వరంగల్ అభివృద్ధి పై రాష్ట్ర ప్రభుత్వానికి ప్రణాళికలున్నాయన్నారు. ప్రత్యేక శ్రద్ధతో నగరాభివృద్ధికి కృషి చేస్తాను. కేంద్ర బీజేపీ – రాష్ట్ర బీ ఆర్ ఎస్ నిర్లక్ష్యం వల్లే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత వరంగల్ కు జరగాల్సినంత అభివృద్ధి జరగలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో వరంగల్ రూపురేఖలు మారుతాయి. దేశం ప్రశాంతంగా ఉండాలంటే కాంగ్రెస్ పార్టీకే ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, ఇతర ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## పర్వతగిరి నా సొంత గడ్డ...

పర్వతగిరి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రోడ్ షోలో వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కేఆర్ నాగరాజుతో కలిసి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యగారు పాల్గొన్నారు. రోడ్ షోలో వేలాదిగా తరలివచ్చిన ప్రజలు ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య గారికి మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. జై కాంగ్రెస్, కడియం కావ్య చేతి గుర్తుకే మా ఓటు అంటూ నినాదాలతో ప్రజలు హోరెత్తించారు. అనంతరం కార్నర్ మీటింగ్ లో డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ పర్వతగిరి నా సొంత గడ్డ అని, మా నాన్న ఇక్కడే పుట్టి పెరిగారని తెలిపారు. ఎండను సైతం లెక్కచేయకుండా వేలాదిగా తరలివచ్చిన నా పర్వతగిరి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఎగిరిన కాంగ్రెస్ జెండా, కేంద్రంలో ఎగరాలి. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం వల్లే నేను ఈరోజు ఈ స్థానంలో ఉన్నానన్నారు. పదేళ్ల పాలనలో బిజెపి చేసింది ఏమీ లేదన్నారు. ప్రజలను దోచుకోవడమే అరూరి ఎజెండా అని విమర్శించారు. వర్ధన్నపేటలో భూములు, జాగలు, చెరువులు, గుట్టలు మింగిన అరూరికి మరోసారి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. వర్ధన్నపేటలో చెల్లని రూపాయి వరంగల్ లో చెల్లుతుందా అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హోరెత్తిన కూడళ్లు.. కదిలొచ్చిన శ్రేణులు..

వరంగల్ లోక్ సభ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యకు మద్దతుగా పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో 1000 బైక్ లతో చేపట్టిన భారీ బైక్ ర్యాలీ కాజీపేట జంక్షన్ నుంచి ప్రారంభమై ప్రధాన వీధుల గుండా వెయ్యి స్తంభాల గుడి వరకు వరకు కొనసాగింది. పార్టీ కార్యకర్తలు బైక్ లపై వెళ్లగా, ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య ఓపెన్ టాప్ జీపులో ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకుసాగారు. కార్యకర్తలు కాంగ్రెస్ జెండాలను పట్టుకుని సందడి చేశారు. కడియం కావ్య రోడ్ షోకు కార్యకర్తలు భారీగా హాజరయ్యారు. చేతి గుర్తుకు ఓటు వేయాలని నినాదాలు చేశారు. అనంతరం చౌరస్తాలోని ఓ బండి వద్ద ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య స్వయంగా మిర్చీబజ్జీలు వేశారు. స్థానికులతో కలిసి చలి వేంద్రం వద్ద ఏర్పాటు చేసిన మజ్జిగను సేవించారు. ఈ సందర్భంగా కడియం కావ్య మాట్లాడుతూ కేంద్ర బీజేపీ రాజ్యాంగంతో పాటు ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ, మైనార్టీల రిజర్వేషన్ల రద్దుకు కుట్ర చేస్తోందన్నారు. కాంగ్రెస్ మెజార్టీ స్థానాల్లో గెలుస్తుందని, రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని అన్నారు. మీ ఇంటి ఆడబిడ్డగా నన్ను ఆశీర్వదించి కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.









EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com